


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

ఆదివారం 17 జూన్ 2024 పేజీలు 8


నిజామాబాద్ :తొలకరి పలకరింపు, మోగిన బడి గంటతో రైతులు సాగుబాట, విద్యార్థులు బడిబాట పట్టారు. ఓ వైపు వానాకాలం సీజన్, మరో వైపు నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కాగా, సాగు ఖర్చులు, పాఠశాలల ఫీజుల మోతకు తోడు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.నూతన విద్యా సంవత్సరం ప్రారం భం కాగా, గత ఏడాది కంటే ఈ సారి పాఠశాలల ఫీజులు పెరిగాయి. గత ఏడాది విద్యా సంవత్సరం ఐదవ తరగతి విద్యార్థికి పాఠశాల ఫీజు, డొనేషన్, స్కూల్ బ్యాగ్, యూని ఫాం, కొత్త పుస్తకాలపై రూ.80వేల వరకు వ్యయం కాగా, ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో రూ.96వేల వరకు ఖర్చు వస్తోంది. గత ఏడాది బస్తా యూరియా ధర రూ.56, డీఏపీ రూ.80 అదనంగా పెరిగింది. గత ఏడాదికంటే ఈ సం వత్సరం నిత్యావసర వస్తువుల ధరలు 20శాతం మేర పెరిగా యి. గత ఏడాది కిలో బియ్యం ధర రూ.45 ఉంటే, ప్రస్తుతం రూ.60కి చేరింది. బియ్యంతోపాటు ఎండు మిర్చి, నూనె, మిన ప గుండ్లు, వెల్లుల్లి, అల్లం ధరల పెరుగుదలతో సుమారు రూ.3వేల నుంచి రూ.5వేలపైగా భారం పడుతోంది. జనవరి లో కిలో పచ్చి మిర్చి రూ.65ఉంటే, ప్రస్తుతం రూ.150 ఉంది. ఆకుకూరల కట్ట రూ.5ఉంటే, ప్రస్తుతం రూ.15కి పెరిగింది. నిమ్మకాయ ధర రూ.5పైగా ఉంది. దీంతో వచ్చే ఆదాయానికి చేసే వ్యయానికి పొంతన లేక సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికం గా ఇబ్బందులు పడుతున్నారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు చిన్న, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రప్రభావం చూపుతోంది. బి య్యం, ఎండు మిర్చి, అల్లం, వెల్లుల్లి ధర లు కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. బీపీటీ బియ్యం ధర మొన్నటి వరకు రూ.45 ఉండగా, రూ.60కి పెరిగింది. ఎండుమిర్చి రూ.300పైమాటే. అల్లం జనవరిలో రూ.120 ఉంటే, జూన్ నాటికి రూ.160కి పెరిగింది. వెల్లుల్లి జనవరిలో రూ.160ఉంటే, ప్రస్తుతం చికెన్‌తో పోటీపడుతూ రూ.260కి చేరింది. నూనె, పంచదార, ఇడ్లీ రవ్వ, గోధుమ రవ్వ, శనగలు, కంది పప్పు, పెసర పప్పు, పచ్చి శన గ పప్పు, ఉల్లిగడ్డల ధర జనవరితో పోల్చితే 15 నుంచి 25శాతం పెరిగింది.

ప్రస్తుతం వరి, కందులుతోపాటు పెసర, ఇతర విత్తనాల కొరత ఉండటం, బహిరంగ మార్కెట్‌లో వాటి ధరలు సైతం పెరిగాయి. మరో పక్క ఎరువు ల ధరలను 10 నుంచి 20శాతం పెరిగా యి. గత ఏడాది యూరియా ధర రూ.280 ఉంటే ప్రస్తుతం రూ.336కి పెరిగింది. డీఏపీ బస్తా రూ.1,300 నుంచి రూ.1,380కి పెరిగింది. పురుగు మందుల ధరలు సైతం పెరిగాయి. వెరసీ ధరల పెరుగుదలపై అన్ని వర్గాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలతోపాటు, ఫీజల నియంత్రణకు ప్రభుత్వం కృషిచేయాలని రైతులు, మధ్య తరగతి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# ధరల దడ

- తల్లిదండ్రులపై ఫీజుల మోత
- వ్యవసాయదారులపై ఎరువుల భారం
- మధ్యతరగతికి నిత్యావసరాల మంట
- ఆకాశాన్ని అంటుతున్న కూరగాయల ధర

## ప్రైవేటు పాఠశాలలపై
# పర్యవేక్షణేది...?

**బెల్లంపల్లి, జూన్ 17:** జిల్లాలోని కొందరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు అతిక్రమిస్తున్నాయి. పాఠశాలల్లో ఫీజులు ఇష్టారీతిన వసూలు చేస్తున్నారు. తమ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉన్నాయని, పాఠశాలల చివరలో టెక్నో తదితర పేర్లు తగిలించి 30 నుంచి 40 శాతం వరకు ఫీజులు పెంచుతున్నారు. దీనికి తోడు విద్యార్థుల యూనిఫాం, పుస్తకాలు ఆయా పాఠశాలలకు అనుబం ధంగా ఉన్న కొన్ని షాపుల యజమానులతో బేరం కుదుర్చుకుంటున్నారు. తమ పాఠశాలలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా లభించవని తాము చెప్పిన దుకాణంలోనే దొరుకుతాయని విద్యార్థుల తల్లిదండ్రులకు మెసెజ్‌లు పంపుతూ తెలియజేస్తున్నారు. యూనిఫాంలు, పుస్తకాలు, అధిక ఫీజులు వసూలు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లాలో అమలు కావడం లేదు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




జిల్లా వ్యాప్తంగా పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నా వసతులు కల్పించడంలో మాత్రం ప్రైవేటు పాఠశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 40 నుంచి 50 మంది విద్యార్థులను కూర్చోబెట్టి పాఠ్యాంశాలు భోదిస్తున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడ టాయిలెట్లు సైతం లేకపోవడంతో క్యూలో వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. విద్యార్థులను పాఠశాలల్లో చేర్చుకునే సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో రూ.500 నుంచి 1500 వరకు, అడ్మిషన్ టెస్టు పేరుతో రూ.1000 నుంచి 1500ల వరకు తరగతిని బట్టి వసూలు చేస్తున్నారు. పలు పాఠశాలల్లో యూకేజీకి రూ.15 వేల నుంచి 20 వేల వరకు ఒక్కో పాఠశాలలో వసూలు చేస్తున్నారు. మరికొన్ని పాఠశాలల్లో ఇంకా అదనంగా మరో 10 శాతం వరకు వసూలు చేస్తున్నారు.

# కార్మిక హక్కుల కోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

## సిఐటియూ నాయకుల పిలుపు




**బోధన్,ప్రజాజ్యోతి,జూన్16 :-** కార్మిక హక్కుల కోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు.రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లా కార్మిక సంఘం సిఐటియూ కార్యకర్తల శిక్షణ తరగతుల కార్యక్రమం బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కాలేజీలో నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణా తరగతులలో ఆదివారం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ లు హాజరై మాట్లాడారు.రాష్ట్ర నాయకులు,కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సంఘటిత పోరాటాలు నిర్వహించి తమ హక్కులకై నిలబెట్టినప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు.అందుకు కార్యకర్తలందరూ కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడంతో పాటు కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత,మౌలిక సదుపాయాల అమలు జరపటంలో ప్రభుత్వాలు, యాజ మాన్యాలు నిర్లక్ష్యం వహించటం వలన కార్మిక వర్గానికి కనీస భద్రత లేకుండా హక్కులు హరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను కార్మిక వర్గం భరించలేక ఆర్థిక సమస్యలతో కార్మిక కుటుంబాలు ఆకలితో అలమటించే పరిస్థితులు వచ్చాయని వాపోయారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంఘటిత పోరాటాలు తప్ప మరొక మార్గం లేదన్నారు.వర్తమాన పరిస్థితులను కార్మిక వర్గం ఏవిధంగా దోపిడీకి గురవుతుందో సిఐటియూ రాష్ట్ర నాయకులు ఎండి అబ్బాస్ వివరించారు. కార్మిక ఉద్యమ చరిత్రను రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు వివరించారు. అనంతరం సిఐటియూ నిర్మాణం,విశిష్టతల గురించి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్వీ రమా వివరించారు.సిఐటియూ జిల్లా నాయకులు రమేష్ బాబు శిక్షణ తరగతులను పర్యవేక్షించటం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు జంగం గంగాధర్,నన్నేసబ్, సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటగిరి మండల కేంద్రంలో కొన్ని వీధులలో
# లైట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**కోటగిరి, జూన్ 16, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని కొన్ని వార్డులలో వీధిలైట్ లేక రాత్రివేళలో నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయా వార్డు సభ్యులు తెలిపారు ఈ విషయమై గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు సెక్రెటరీ కి తెలియజేయగా అయినా పట్టించుకోవడం లేదని ఆయా వార్డులలోని ప్రజలు పేర్కొన్నారు రెండు నెలల నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేయగా అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు గ్రామంలో ఉన్న ఎలక్ట్రిసిటీ సిబ్బంది పలమార్లు తెలియజేసిన గ్రామంలో వీధి దీపాలు పెట్టడంలో ఇంత జాతీయ ఎందుకు చేస్తున్నారో తెలియడం లేదన్నారు గ్రామంలో రాత్రి వేళలో వీధి దీపాలు లేకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉందని వారి పేర్కొన్నారు గ్రామపంచాయతీ అధికారులు ఎంపీడీవో స్పందించి తక్షణమే వీధిదీపాలను అమర్చాలని ఆయా కాలనీవాసులు ప్రజలు కోరారు

# ఫాదర్స్‌డే సందర్భంగా ముత్తైదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



**కోటగిరి, జూన్ 16, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని ఉమ్మడి మండలాల ప్రజా జ్యోతి రిపోర్టర్ వడ్డే నర్సింలు ఫాదర్స్ డే సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నైవేద్యాన్ని ఆదివారం పూజలు చేసి తల్లిదండ్రుల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటూ నమస్సుమాంజలి అర్పించారు ఈ సందర్భంగా కాలనీవాసులకు కుల సంఘ సభ్యులకు ముత్తయిదువులకు ఇంట్లో పిలిపించి ముత్తైదు వేలకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం సుమారు 60 మంది భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని ఫాదర్స్ డే రోజు చేయడం వల్ల పిక్చర్ దోషాలు తొలగిపోతాయని పాండిత్యంతో పురాణాల్లో చెబుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాంగ కుల సంఘ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జల్లపల్లి ఫారం గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో గ్రామ ప్రజల కొరకు బోరువేయడం



**కోటగిరి, జూన్ 16, ప్రజా జ్యోతి.** పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో కాలనీలో నీటి సౌకర్యం ఇబ్బందిగా ఉన్నందువల్ల. కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు ఏనుగుల రవీందర్ రెడ్డి వారి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సహకారంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోసం సభ్యులు ఎంఎ హకీమ్ చేతుల మీదుగా బోరు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సామాజిక ఆప్షన్స్ సభ్యులు ఎంఎ హకీం, మైనార్టీ అధ్యక్షులు వాజీద్, యువ నాయకులు మసూద్, మస్తాన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఏతొండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిఎంని కలిసిన గ్రామస్తులు.



**కోటగిరి, జూన్ 16, ప్రజా జ్యోతి. :** కోటగిరి మండలంలోని ఏ తొండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డి ఎం ని కలిసి న గ్రామస్తులు తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థి విద్యార్థుల కోసం ఈరోజు ఆర్టీసీ డిఎం శ్రీనివాస రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది గతంలో కూడా ఆర్టీసీ డిఎం శ్రీనివాసరావు నిజాంబాద్ పార్లమెంట్ తెలుగు యువత ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ తమ గ్రామానికి ప్రతిరోజు మూడు పూటల బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజు దేశాయ్. సూర్యకాంత్. శంకర్ పటేల్. షేక్ తయ్యుబ్. తదితరులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 16 :-** బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1986 -87 సంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రమాకాంత్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పదవతరగతి కి చెందిన పూర్వ విద్యార్థులమందరం ఒకే, వేదికపై కలవడం చాల ఆనందంగా ఉందన్నారు. ఆనాటి మధుర స్మృతులను స్మరించుకుంటూ వారు ఒకరి నొకరు పలుకరించుకుంటూ సంతోషం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య,పోచాద్రి,,పూర్వ విద్యార్థులు తులసి, విశాల,ధనలక్ష్మి, స్వరూప,భాగ్యలక్ష్మి, ఉమాకాంత్,సునీల్,కర్నె శ్రీను,అజయ్,రమేష్, సుభాష్,లలిత,ఆన్న మేరి,సుమంగళి,గీత రాజేశ్వరి, గీత,సరళ, విజయ్,పూజారి లింగం,శివకుమార్, కాశీనాథ్, శివాజీ ,రాజేందర్, రవి,ఆన్సర్ అలీ,యూసఫ్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.